

## మెలికళ దారిలో..

మేఘాలు గర్జించే వేళ.. చిరుజల్లులు కురిసే సమయాన.. గింగిరాలు తిరిగిన దారుల్లో గిరి శిఖరాలకు చేరిపోతే ఎంత బాగుంటుందో కదా! మలుపు మలుపులో వలపులు రేపే ప్రకృతి కాంత కొలువుదీరిన ఈ మెలి'కళ' దారి తమిళనాడులోది. సేలం నుంచి యేర్కాడ్ వెళ్లే మార్గంలో ఉన్న కొల్లీహిల్స్ గీసిన చిత్రమిది. 70కి పైగా టర్నింగులున్న ఈ కనుమ దోవలో మనసును దోచుకునే రిటర్న్ గిఫ్టలెన్నో!